క్లుప్తంగా

కలెక్టర్, పీవోలకు ఆహ్వానం



ఆహ్వానపత్రం అందజేస్తున్న బృంద మహిళలు

భద్రాచలం: దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్ప గ్రామంలోని ఏకో టూరిజం స్పాట్ నందు నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆదివాసీ గిరిజన మహిళా బృందం శుక్రవారం పలువురు అధికారులను ఆహ్వానించారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, కొత్తగూడెం సీఆర్పీఎఫ్ క్యాంపు డిప్యూటీ కమాండెడ్ రేవతి అర్జున్‌లకు ఆహ్వాన పత్రికలను అందించారు. బృందం అధ్యక్షురాలు సుధారాణి, తెల్లం ప్రవీణ, ఉమాదేవి, రామలక్ష్మి, కమల, దుర్గ, శ్రీదేవి, వరలక్ష్మి, కృష్ణవేని తదితరులు పాల్గొన్నారు.

ముద్దాయిలతో మొక్కలు నాటించిన న్యాయమూర్తి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ శుక్రవారం వినూత్న తీర్పును ఇచ్చారు. భద్రాచలం, బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లతోపాటు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ముద్దాయిలకు జరిమానా విధించారు. దీంతోపాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని తీర్పులో పేర్కొన్నారు. ముందుగా న్యాయమూర్తి శివనాయక్ మొక్కలు నాటగా, తదుపరిగా ముద్దాయిలు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.

ఇష్టపడి చదవాలి

అశ్వారావుపేటరూరల్: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవితే మంచి ఫలితాలు వస్తాయని ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ కళాశాల పూర్వ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జే.క్రిష్ణప్రసాద్ సూచించారు. ఈ మేరకు అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విభాగం, జేఆర్ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో పీజీ ఎంట్రన్స్ రాసే ఏజీ బీఎస్సీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం అవగాహన తరగతులు నిర్వహించారు. కళాశాల డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, ఎస్సీ, ఎస్టీ విభాగం ఇన్‌చార్జి కోటేశ్వర్, అధ్యాపకులు రమేష్, శ్రావణ్ కుమార్, కృష్ణ తేజ, దీపక్ రెడ్డి, పీ శ్రీలత, శిరీష పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

మణుగూరు టౌన్: మున్సిపాలిటీలో ఆరు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్‌ఈ మహేందర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సుందరయ్యనగర్-1, వినాయక నగర్ -1, మండల పరిధిలోని సమితిసింగారంలో -4 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయగా స్థానికులు విద్యుత్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. డీఈ జీవన్‌కుమార్, ఏడీఈ ఉమారావు, మధుసూదన్‌రావు, రమేశ్, కాశీ, శివ, స్థానికులు బాబుజానీ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, దర్శనాల శ్రీను, కొర్లకుంట అప్పారావు, ఏడారి శ్రీను ఉన్నారు.

ప్రతీ ఒక్కరు చదువుకోవాలి

ములకలపల్లి: చిన్నారులతోపాటు, వృద్ధుల వరకూ అందరూ చదువుకోవాలని జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ అనిల్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అక్షరాస్యత (ఎన్‌పీఎల్‌పీ) మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలపరిధిలో 1,250 మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరికి బోధించేందుకు 250 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను ఏర్పాటు చేశామన్నారు. ఎంఈఓ జి. సత్యనారాయణ, ఏపీఓ టి.అరుంధతి, ఏపీఎం సంపత్‌కుమార్, ఎల్ఎఫ్ఎం హెచ్ఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని మరవద్దు

కరకగూడెం: క్రీడాకారులు ఎల్లపుడూ క్రీడా స్ఫూర్తిని మరవద్దని కరకగూడెం ఎస్సై రాజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ముసలమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల స్థాయి వీపీఎల్4వ సీజన్ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. పంచాయతీ సెక్రటరీ సాయి క్రిష్ణ, బోడ ప్రశాంత్, నిర్వాహకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు

మణుగూరు రూరల్: మండలంలోని రాజీవ్ గాంధీ నగర్, పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర, బాలికల వసతి గృహాల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు నిశాంత్ రావు వైద్య పరీక్షలు చేసి నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సిబ్బంది రాంప్రసాద్, రవి, సుమ, సౌభాగ్య, భవాని ఉన్నారు.

తిరుకల్యాణ మహోత్సవం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో రుక్మిణి సమేత వేణుగోపాల స్వామికి, భద్రాద్రి శ్రీ కృష్ణ దేవాలయంలో తిరుకల్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.

ఆమె రాణిస్తోంది..

ఉద్యోగ, క్రీడా.. ఇతర అన్ని రంగాల్లోనూ గతంతో పోలిస్తే అతివలు రాణిస్తున్నారు. అందివచ్చే అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇళ్లలోనూ గతంతో పోలిస్తే అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చదివిస్తుండడంతో వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తోంది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు.. ఒకరు లేదా ఇద్దరు అమ్మాయిలు జన్మించినా వారి ఎదుగుదలకు చేయూతనిస్తున్న తల్లిదండ్రుల వివరాలతో కథనాలు...

- అన్ని రంగాల్లోనూ అతివల పరుగులు
- పురుషులతో సమానంగా ముందుకు..
- ఇళ్లలోనూ తగ్గుతున్న వివక్ష

హమాలీ బిడ్డ.. విజేత



తల్లిదండ్రులు సత్యం - రమణతో సమ్మక్క

దమ్మపేట: దమ్మపేటకు చెందిన గిరిజన సహకార సంస్థలో హమాలీగా పని చేస్తున్న భోగి సత్యం పెద్ద కుమార్తె భోగి సమ్మక్క మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, లక్ష్యసాధనకు పేదరికం, లింగబేధం అడ్డు కాదని నిరూపించింది. సత్యం జీసీసీ కార్యాలయంలో హమాలీగా పనిచేస్తుండగా, ఆయన భార్య రమణ అంగన్‌వాడీ టీచర్. వీరికి ముగ్గురు ఆడపిల్లలే అయినా వెనుకాడకుండా చదివించారు. ఇందులో పెద్దకుమార్తె సమ్మక్క పీజీ పూర్తికాగా ఎలాంటి శిక్షణ లేకుండానే అకాడమీ పుస్తకాలు, యూట్యూబ్ పాఠాలతో సిద్ధమై మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి 2023లో, గిరిజన సహకార సంస్థలో గ్రూప్-4 ఉద్యోగానికి 2024లో ఎంపికై భద్రాచలంలో విధులు నిర్వర్తిస్తుంది. అలాగే, 2024లోనే విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో ఇంగ్లీష్ విభాగంలో కొలువు సాధించగా ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. అంతేకాక గ్రూప్ 1, 2, 3 పరీక్షలు రాసిన ఆమె ఫలితాల కోసం ఎదురుచూస్తోంది.

రామయ్య సేవలో 'శృతి' కలుపుతూ..



యాసారపు లక్ష్మి

భద్రాచలం: భద్రగిరి రామయ్యకు జరిగే సేవలో పాల్గొనటం అంతా మహాభాగ్యంగా భావిస్తారు. అలాంటి భద్రాచలం దివ్యక్షేత్రంలో తెల్లవారు జామున జరిగే సుప్రభాత సేవ వద్ద నుంచి రాత్రి జరిగే పవళింపు సేవల్లో పాల్గొంటోంది లక్ష్మి. భద్రాచలానికి చెందిన బుచ్చినారాయణ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నాదస్వరం వినిపించేవాడు. ఆయన వారసత్వంగా కూతురు లక్ష్మిని స్వామి సేవకు తీసుకురావాలని భావించి హార్మోనియం శిక్షణ ఇప్పించారు. అతర్వాత పరీక్ష రాసిన ఆమె భద్రాచలం దేవస్థానంలో ఉద్యోగం సాధించింది. 2011లో ఉద్యోగంలో చేరిన యాసారపు లక్ష్మి రామాలయంలో విధులు నిర్వర్తిస్తోంది.

సేవే ఆమె ఊపిరి..



ఆదివాసీలకు అవగాహన కల్పించిన జ్యోతి (ఫైల్)

మణుగూరు టౌన్: సమాజంలో పెరుగుతున్న అత్యాచారాలు, బాలకార్మికుల సంఖ్యను చూసిన మణుగూరు పద్మగూడెంకు చెందిన నాగుల జ్యోతి వీటిని అరికట్టాలని నడుం బిగించింది. ఎయిడ్ (యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్) సంస్థలో ప్రతినిధిగా పనిచేస్తూ బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థతో అనర్థాలు, అత్యాచారాలు అరికట్టడంపై అవగాహన కల్పిస్తోంది. జ్యోతికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, భర్త నరేశ్ ప్రమాదంలో మరణించాడు. కాంట్రాక్ట్ కార్మికురాలిగా పనిచేస్తున్న సమయంలో పూరి గుడిసె షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఆ సమయంలో రాయన్నపేట ఆదివాసీలు అండగా నిలిచి సామాజిక కార్యకర్త నాజర్‌పాషా ద్వారా నిత్యావసరాలు అందించారు. దీంతో ఆ గ్రామం రుణం తీర్చుకోవాలన్న భావనతో రెండేళ్లుగా సింగరేణి అధికారుల చొరవతో సోలార్ లైట్లు, పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న లక్ష్మి పలు అవార్డులు గెలుచుకుంది.

మహిళా సాధికారతతోనే దేశ పురోగతి



దుమ్ముగూడెం: సన్మాన గ్రహీతలతో ఉపాధ్యాయులు



మణుగూరు టౌన్: సిబ్బందికి సన్మానం



అశ్వారావుపేటరూరల్: మహిళలకు ఆటల పోటీలు

మణుగూరు రూరల్ : మహిళా సాధికారతతోనే దేశ ప్రగతి పురోగతి సాధ్యమని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుట్టమల్లారం గ్రామంలో గల రైతువేదిక వద్ద మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. హెచ్ఎం నాగశ్రీ,, ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమ నిర్వాహకులు షెహనాజ్, వెలుగు ఆఫీసర్ ఝాన్సీలను సన్మానించారు.

మణుగూరు టౌన్: స్థానిక సింగరేణి స్కూల్‌లో పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయునిలను, సిబ్బందిని హెచ్ఎం స్వరూపా రాణి ఆధ్వర్యంలో సన్మానించారు. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కల్యాణి, వేణు, కృష్ణబాబు, సిబ్బంది ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పెదవాగు ప్రాజెక్ట్ గ్రామంలోగల డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ వీ.స్పందన, వైస్ ప్రిన్సిపాల్ సింధుశ్రీ, సుధారాణి, భవానీ ప్రసాద్, అరుణ, మహేశ్వరి, వెంకటలక్ష్మీ, పార్వతి, హైమా పాల్గొన్నారు.

ములకలపల్లి: గుడ్ షపర్డ్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ గద్దె రేవతి మాట్లాడారు. టీడీ సత్యావతి, గిర్దావర్ సత్యావతి, జీపీ కార్యదర్శులు మాధురి, రజిత, స్వేత, హెచ్ఎం శంకర్, సిస్టర్ నిర్మల. దీప్తి, రాజ్యం పాల్గొన్నారు. పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కొత్తజిన్నెలగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పెనుబల్లి శ్యామల, మడకం వెంకటమ్మ, పొట్టా నాగమణి, వెంకటమ్మ, మడకం గౌరి ఉన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ రేవతి, మాజీ ఎంఈఓ శ్రీరామ్మూర్తి మాట్లాడగా జిల్లా అధ్యక్షుడు డీవీడి. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రవి, పీఆర్‌టీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, మండల అధ్యక్షుడు పూర్ణ, ప్రధాన కార్యదర్శి సీతారాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.శ్రీదేవి ఉన్నారు. కొమ్ముగూడెంలోని రైతువేదికలో టీజీటీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారు శంకర్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి, తేజావత్ శ్రీనివాస్, మాలూనాయక్, మెండి కిషోర్ ఉన్నారు.



మణుగూరు రూరల్ : మొల్లమాంబ విగ్రహానికి నివాళి..



ములకలపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ రేవతి

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో మహిళలకు లేడీ లెజెండ్ -2025 అవార్డు అందజేసి సన్మానించారు. నర్సాపురం కాంప్లెక్స్ హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి బెక్కంటి మాధవి, ఆశాలత, పుష్ప శ్రీ, సుజాత, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వంశీమోహన్, శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ఆదినారాయణ



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాత రెడ్డిగూడెం పంచాయతీలో ఆయన చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై యయాతి రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలంలోని మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ గద్దె రేవతి, హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం, ఏఈ రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ గ్రామశాఖ అధ్యక్షుడు బాలాజీ, పర్వతనేని అమర్‌నాథ్, కారం సుధీర్, తన్నీరు నాగయ్య, నల్లమోతు జగదీష్, బాల అప్పారావు, తన్నీరు లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో ఎమ్మెల్యే..

దమ్మపేట: మండల కేంద్రంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారికి పక్కనున్న చెత్తాచెదారం స్థానికులతో కలసి ఎమ్మెల్యే స్వయంగా ఊడ్చి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రారెడ్డి, నాయకులు కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పసుమర్తి పెద్దబాబు, పగడాల రాంబాబు, చిన్నశెట్టి గోపి, నాగేంద్ర, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని, అర్హులెవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సోంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణాలకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన కోయగూడెం పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ జమలారెడ్డి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, భజన సతీష్, భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే..

అశ్వాపురం: మండల కేంద్రంలో జామా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముస్లీం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషా, మండల అధ్యక్షుడు ఎస్‌కే.ఖదీర్, ప్రధాన కార్యదర్శి ఎండీ.రఫీఖాన్, జామా మసీదు అధ్యక్షుడు షేక్ గంజిషాహిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రథంగుట్టపై మంటలు

మణుగూరు టౌన్: మండల పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలోని రథంగుట్టపై మంటలు చేలరేగాయి. శుక్రవారం రాత్రివేళ గుట్టపై చెలరేగడంతో వచ్చిన మంటలకు దట్టమైన పొగలు మణుగూరులో ఆవరించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అటవీ అధికారులు సిబ్బందితో మంటలు ఆర్పేందుకు శ్రమిస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇల్లెందురూరల్: మండలంలోని సుభాష్‌నగర్‌లోలో ఓ దుకాణం వద్ద గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. జీపీ కార్యదర్శి రజినీకాంత్ సమాచారంతో సీఐ సత్యనారాయణ మృతదేహాన్ని పరిశీలించారు. కొంతకాలంగా సుభాష్‌నగర్ కూడలిలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని స్థానికులు తెలిపారు. పంచనామా అనంతరం జీపీ కార్మికులు మృతదేహాన్ని ఖననం చేశారు.

కారు ఢీకొని వృద్ధురాలు..

బూర్గంపాడు: కారు ఢీ కొని వృద్ధురాలు మృతిచెందిన ఘటన మండలంలోని అంజనాపురం గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సపావత్ బాలి(63) గ్రామం వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో పాల్వంచ వైపునకు వెళ్తున్న కారు ఆమెను వేగంగా ఢీ కొట్టింది. తీవ్రగాయాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకు మల్సూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఉచ్చులు స్వాధీనం

అశ్వాపురం: మండల కేంద్రంలో అశ్వాపురం బీట్‌లో అటవీప్రాంతంలో వన్యప్రాణులను వేటాడే క్వింటా ఉచ్చులను శుక్రవారం ఫారెస్ట్ రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పట్టుకున్నారు.

పశువులు తరలిస్తున్న వ్యాన్..

అశ్వారావుపటరూరల్: అక్రమంగా పశువులను కబేళాకు తరలిస్తున్న ఓ డీసీఎం వ్యాన్‌ను గుర్తించి శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై టీ.యయాతి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో ఒడిస్సా రాష్ట్రం నవరంగపూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్‌ను నిలిపి తనిఖీ చేయగా, మూగజీవాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేయగా 38 ఎద్దులు, 18 ఆవులను అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు తేలడంతో రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం మేడిగడ్డ తండాకు చెందిన డ్రైవర్ నూనావత్ భాస్కర్, యజమాని నూనావత్ రవీంద్రపై కేసు నమోదు చేసి, పశువులను పాల్వంచ గోశాల సంరక్షణ కేంద్రానికి తరలించి కేసు నమోదు చేశారు.

టైర్ పగిలి కారు బోల్తా

మణుగూరు రూరల్: టైరు పగిలి కారు బోల్తా పడిన సంఘటన విజయనగరం గ్రామం వద్ద చోటు చేసుకుంది. కొత్తగూడెం వైపే వెళ్తున్న కారు విజయనగరం వద్ద టైర్ పగిలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి.

సల్లంగా చూడు తల్లీ..



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

గుండాల: సల్లంగ చూడమ్మా.. సమ్మక్క తల్లి.. అంటూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం గద్దెనెక్కిన ఇలవేల్పులకు శుక్రవారం తెల్లవారు జామునుంచి ఆలయ పూజారులు, వడ్డెలు అర్రెం వంశీయులు ఆచార సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి గద్దెనెక్కించి డప్పు వాయిద్యాలతో పూజలు చేశారు. తెల్లవారుజామున శ్రేలపెయ్యను హారం (నైవేద్యం) ఊరేగింపుతో గద్దెల వద్దకు వచ్చి వనదేవతలకు సమర్పించారు. సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పినపాక, ఇల్లెందు ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య పూజలు చేశారు.

పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

భద్రాచలం: పట్టణంలోని బాలికోన్నత ప్రభుత్వ పాఠశాలకు కొత్తగూడెంకు చెందిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.25 వేల విలువ గల వస్తువులు, ఎస్.జయశ్రీ వాటర్ కూలర్‌ను వితరణగా అందచేశారు. వీటిని ఎంఈఓ, హెచ్ఎం రమా, సంఘం అధ్యక్షుడు కే.నాగేశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు. సంఘం సెక్రటరీ సురేష్ కుమార్, సభ్యులు వెంకటేశ్వరరావు, ఎంవీఎస్ఎస్ నారాయణ, నిరంజన్, జెట్టి పద్మ పాల్గొన్నారు.

లారీని ఢీ కొట్టిన వ్యాన్

అశ్వారావుపేటరూరల్: ఆగి ఉన్న లారీని అదుపుతప్పి ఐషర్ వ్యాన్ ఢీ కొట్టిన ఘటన స్థానిక కాకతీయ గేట్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. లారీ పార్కింగ్ చేసి ఉండగా ఖమ్మం వెళ్తున్న ఐషర్ వ్యాన్ ఆటోను తప్పించే క్రమంలో లారీను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శ్రీనివాసరావు క్యాబిన్ ఇరుక్కుపోగా క్రేన్ సాయంతో డ్రైవర్‌ను బయటకు తీశారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ రెండు కాళ్లు విరిగిపోగా ఆస్పత్రికి తరలించారు.